ప్రజల మాట ప్రగతి బాట

మధిర నియోజకవర్గం







మధిర : ఇంటింటి ప్రచారంలో అభ్యర్థి లింగాల, ఓటు అభ్యర్థిస్తున్న కమల్‌రాజు, తండ్రి గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న కమల్‌రాజు తనయ

# ఆదరించండి ..ఎమ్మెల్యేగా గెలిపించండి

- ఇంటింటి ప్రచారంలో లింగాల కమల్‌రాజు
- పల్లెల్లో జోరందుకున్న ప్రచారం

మధిర, నవంబర్5: ప్రజలు ఆదరించి కారు గుర్తుపై ఓటు వేసి మధిర అసెంబ్లీ అభ్యర్థిగా గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మధిరలో ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేశానన్నారు. ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి జరగబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో మొండితోక లత, మూడ్ ప్రియాంక, భోగ్యం ఇందిర, బిక్కి కృష్ణప్రసాద్, ధరావత్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

**తండ్రితో కలిసి తనయురాలి ప్రచారం :** లింగాల కమల్‌రాజు గెలుపు కోసం ఆయన కుమార్తె అభిజ్ఞ ఆదివారం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ తన తండ్రి కమల్‌రాజును గెలిపించాలన్నారు. మధిర పట్టణాన్ని ఇప్పటికే ఆయన అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు.

బోనకల్లు, నవంబర్ 5: మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి లింగాల కమల్‌రాజును గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని ఉపేందర్, ముడావత్ సైదా, పెంటూసాహెబ్, మాధవరావు, ప్రేమానందం, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బోనకల్లు : రావినూతలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు





చింతకాని : నేరడలో ప్రచారం నిర్వహిస్తున్న మంకెన రమేశ్, నాయకులు, నాగులవంచలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

చింతకాని, నవంబర్ 5 : మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ గెలుపు కోరుతూ ఆదివారం పలు గ్రామ శాఖల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. చింతకాని మండలం నుంచి కారు గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి లింగాల కమల్‌రాజ్‌కు గతం కంటే భారీ మెజార్టీ అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల పార్టీ, గ్రామ శాఖ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు కమల్‌రాజు పర్యటన

మధిర, నవంబర్5: బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు సోమవారం నుంచి మధిర మండలంలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. జాలిముడిలో ఉదయం 7.15 గంటలకు, మల్లారంలో ఉదయం 9 గంటలకు, రొంపిమల్ల ఉదయం 11 గంటలకు, కృష్ణాపురం సాయంత్రం 4 గంటలకు, బుచ్చిరెడ్డిపాలెం సాయంత్రం 6 గంటలకు, ఆత్కూరు రాత్రి 7.30 గ్రామాల్లో ప్రచార రథం ద్వారా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మాటూరు హైస్కూల్ విద్యార్థిని ఎంపిక



చిలువేరు జయశ్రీ

మధిర రూరల్, నవంబర్ 5: కల్లూరులో జరిగిన జిల్లాస్థాయి ఖోఖో పోటీల ఎంపికలో మాటూరు హైస్కూల్ 8వ తరగతి విద్యార్థిని చిలువేరు జయశ్రీ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీహరి తెలిపారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల్లో చక్కగా తీర్చిదిద్దుతున్న పీఈటీ రమాదేవిని, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని జయశ్రీని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

ఎర్రుపాలెం, నవంబర్ 5: మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ మండలంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరిగి డోర్‌పోస్టర్లను అంటిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో కమల్‌రాజును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శిరీష, శీలం కవిత, మొగిలి అప్పారావు, బాలరాఘవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొండెపాటి సాంబశివరావు, రామకోటయ్య, శిరీష, కోట శ్రీనివాసరావు, కృష్ణారావు, నరేశ్, కిషోర్‌బాబు, విజయ్‌బాబు, చిట్టిబాబు, వెంకటనారాయణ, సత్యనారాయణరెడ్డి, రవి, భాస్కర్, చిరంజీవి, సుధీర్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గుంటుపల్లిగోపవరంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అయ్యవారిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ, నాయకులు

## ఖమ్మం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

ఎర్రుపాలెం, నవంబర్ 5: ఖమ్మంలో జరుగు సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, మొగిలి అప్పారావు, బాలరాఘవరెడ్డి, కొండేపాటి సాంబశివరావు, చిరంజీవి, దానయ్య, పోతయ్య, నండ్రు రవి, రవి, రేఖ, నాగరాజు, శ్రీను, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





సభకు హాజరైన నాయకులు

చింతకాని, నవంబర్ 5 : ఖమ్మంలో సీఎం కేసీఆర్ సభకు మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ శాఖల ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ద్విచక్రవాహనాలు, కార్లల్లో భారీగా తరలి వెళ్ళారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, ముఖ్యకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





చింతకాని : నరసింహాపురం, నేరడ నుంచి తరలుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు